## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు

TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

## రిపోర్టర్లు కావలెను

పాఠకుల పక్షాన ఆలోచిస్తూ, ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా పాఠకులకు చేరువైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు మండల నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 78 ఎడిటర్ :పెనుగొండ సతీష్ మంగళవారం 28 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00

## తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ళ
# పునరుద్ధరణ




### - ప్రభుత్వం పరిశీలనలో ఉందన్న మంత్రి ఉత్తమ్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 27 : ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని తక్కువ వ్యయంతో పునరుద్ధరించేలా తమ ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశర చేశారు. సుందిల్లా లింక్ ద్వారా కొత్త అలైన్‌మెంట్‌తో 10 నుంచి 12 శాతం వ్యయం తగ్గే అవకాశం ఉందని వివరించారు. భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. సుమారు రూ. 1,500 నుంచి 1,600 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. కొత్త అలైన్‌మెంట్

2లో

## మైనార్టీలను
# మోసం చేసిన కాంగ్రెస్




- బిజెపి స్కూళ్లో శిక్షణ పొందిన రేవంత్
- బిఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు జరిగింది
- మేమూ కొన్ని పొరపాట్లు చేసినా..మేలు చేశాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 27 : రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం రూ. 4 వేల కోట్ల బ్జడెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనారిటీ నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. ఇది కాంగ్రెస్–బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరని అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని దుయ్యబట్టారు. షబ్బీర్ అలీ,

2లో

## ఆటో డ్రైవర్లకు
# ఇచ్చిన హామీలు నెరవేర్చండి

### - బాకీపడ్డ 24 వేలు ఒక్కొక్కరి ఖాతాలో వేయాలి
### - ఆటోడ్రైవర్లకు మద్దతుగా హరీష్ రావు డిమాండ్




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 27 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్ రెడ్డి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు బాకీ పడిన రూ. 24 వేలు ఎంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీని నెరవేరుస్తారని చెప్పారు. కోకాపేటలోని తన నివాసం నుంచి ఎర్రగడ్డకు, అక్కడి నుంచి తెలంగాణ భవన్ వరకు హరీశ్ రావు ఆటోలో ప్రయాణించారు. అనంతరం మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. రైతులు, చిరు ఉద్యోగులు, మహిళలు, ఆటో డ్రైవర్లు కావచ్చు.. అందరూ ఆవేదనలో ఉన్నారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. పేరుకి ఉచిత బస్సు అన్నారు, మహిళలకు ఫ్రీ అన్నారు. మొగోళ్ళకి డబల్ టికెట్ కొడుతున్నారు. టికెట్ రేట్లు పెంచి కుటుంబం మీద భారం వేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదుసార్లు బస్ చార్జీలు పెంచింది. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో

2లో

## మహిళా అధికారులకు
# మంత్రుల వేధింపులు

### - వేధింపు మంత్రులను తొలగించండి
### - అర్ధరాత్రిళ్లు వారిని పిలిపించుకోవడం ఏమిటి
### - కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ కేంద్రమంత్రి బండి



(ఆకాంక్ష న్యూస్)

కరీంనగర్, అక్టోబర్ 27 :మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. అలాంటి మంత్రులను కేబినేట్ నుంచి వెంటనే తొలగించాలని అన్నారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల నమ్మకం కోల్పోయిందని ఎద్దేవా చేశారు బండి

2లో

# రాహుల్‌ను విమర్శించే స్థాయి నీదికాదు

### - హరీష్ రావుకు మంత్రి పొన్నం గట్టిగా సమాధానం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 27 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి హరీశ్ రావుకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందించారు. ఆటో డ్రైవర్లను ఆదుకునే బాధ్యత తమదని చెప్పారు. కేబినెట్ పై హరీశ్ రావు చేసిన ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేశారు. డైవర్షన్ పాలిటిక్స్ ను హరీష్ రావు బంద్ చేయాలని హెచ్చరించారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల్లో కంటోన్మెంట్ ఫలితాలు రిపీట్ కాబోతున్నాయని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ లో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోతే కనీసం రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుందని.. ఆటో కార్మికులకు ఇస్తానన్న హామీలు నెరవేరుస్తారని బీఆర్ఎస్ మాజీమంత్రి హరీశ్

2లో



## తెలంగాణలో రాగల నాలుగు రోజులు
# భారీ వర్షాలు

### - హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 27 : తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో
# తెలంగాణా భవిష్యత్

### - మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్
### - ఇక్కడ గెలుపుతో విజయానికి నాంది అన్న రామ్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్27 :జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ భవిష్యత్‌తో ముడిపడి ఉందని బీజేపీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల అజెండా మజ్లిస్‌ను పెంచి పోషించడమేనని అన్నారు. డబ్బు కుమ్మరించడంలో రెండు పార్టీలు పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్ ముసుగులో మజ్లిస్‌ను గెలిపించే ప్రయత్నం జరుగుతుంది. చొర బాటు దారులు, రోహింగ్యలు పెత్తనం చలాయిస్తున్నారు. ఈ ఎన్నికను బీజేపీ కార్యకర్తలు సవాల్‌గా తీసుకోవాలని కోరారు. తెలంగాణలో ఒక్క ఏడాదిలో 5 వందల హత్యలు జరిగాయి. పోలీసులకే రక్షణ లేదు. గన్ కల్చర్ పెరిగిపోయింది. శాంతి భద్రతలు క్షీణించిపోయాయి. ఇక బీఆర్ఎస్‌ది గత చరిత్రనే.. మళ్లీ గెలిచేది లేదు. కాంగ్రెస్ మధ్య

2లో

# చిరంజీవి డీప్‌ఫేక్ కేసు

### - దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు
### - త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తాం
### - నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 27 : మెగాస్టార్ చిరంజీవి ఫిర్యాదు చేసిన డీప్‌ఫేక్ కేసులో విచారణ చేస్తున్నట్లు నగర సీపీ సజ్జనార్ తెలిపారు. చిరంజీవి ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసిన కేటుగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీప్‌ఫేక్ కేసు విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీప్‌ఫేక్ మూలాల్లోకి వెళ్లి నిందితులను అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఇలాంటి డీపీఫేక్ సెలబ్రిటీల కేసులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. దీనిపై త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి విచారణ చేస్తామని ఆయన వెల్లడించారు. చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో

2లో

# రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లింపులు ఏవీ

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్27 : పదవీవిరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్, పింఛన్ ఇవ్వడం లేదని తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. . రెండేళ్ల నుంచి బెనిఫిట్స్ రావడం లేదని ముఖ్యమంత్రికి లేఖ రాశానని అన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందని రామచందర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

2లో

# బిఆర్ఎస్ హయాంలో గురుకులాల పురోగతి

మొదటిపేజీ తరువాయి

విద్యార్థులు మరణించారన్నారు. విద్యార్థుల మరణాలపై కాంగ్రెస్ సర్కార్ కనీసం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వర్షిత (15) ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కేటీఆర్ స్పందించారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందించారు. వర్షిత ఆత్మహత్య చేసుకోవడం హృదయ విదారకమన్నారు. ఆమె కుటుంబానికి తీవ్ర సంతాపం తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి బాధ్యతలేదంటూ మండిపడ్డారు. సానుభూతి, జవాబుదారీతనం అసలే లేవని దుయ్యబట్టారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రాంపూర్‌కు చెందిన మమత, తిరుపతి దంపతుల కూతురు శ్రీవర్షిత (15) వంగరలోని పీవీ రంగారావు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్నది. దీపావళి సెలవులకు వెళ్లిన శ్రీ వర్షిత ఈ నెల 23న తిరిగి పాఠశాలకు వచ్చింది. గత శుక్రవారం ఉదయం (ఈ నెల 24) పాఠశాల సిబ్బంది సెల్‌ఫోన్ నుంచి ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేసింది. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ వేధిస్తున్నారని, తనను వెంటనే తీసుకెళ్లాలని, ఇక్కడ ఉండలేనని మొరపెట్టుకున్నది. దీంతో తల్లిదండ్రులు తీసుకెళ్లేందుకు పాఠశాలకు వస్తున్నట్టు బదులిచ్చారు. ప్రార్థనా సమయం కావడంతో విద్యార్థులంతా బయటకు రాగా, శ్రీవర్షిత కనిపించలేదు. దీంతో డార్మెటరీ హాల్‌కు వెళ్లి చూడగా చున్నీతో ఉరేసుకొని విగత జీవిలా కనిపించింది. కాగా, వర్షిత మృతదేహాన్ని కూడా అంబులెన్సులో కాకుండా ట్రాక్టర్లో తరలించడం తోటి విద్యార్థినులతో పాటు అందరినీ కలచివేసింది. విద్యార్థినులు రోదిస్తున్న వీడియోను కేటీఆర్ పోస్టు చేశారు.

# పదేళ్ల పాటు బందిపోట్ల లాగా తెలంగాణ దోపిడీ

## - బావా,బామ్మర్దుల తీరుపై మండిపడ్డ అద్దంకి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 27 : బావ, బామ్మర్దుల నస భరించాల్సిన దుస్థితి తెలంగాణ ప్రజలకు పట్టిందంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్న పదేళ్లు బందిపోట్ల లాగా దోచుకున్నారని ఆయన విమర్శించారు. 'బీఆర్ఎస్ నాయకులు ఇంత దిగజారి మాట్లాడతారా? బీఆర్ఎస్ మంత్రులకు సెల్ఫ్ రెస్పెక్ట్ లేకుండే. బీఆర్ఎస్ మంత్రుల్లో వెన్నెముక ఎవరికీ లేకుండే. ముఖ్యమంత్రిపై ఎక్కువ మాట్లాడే దరిద్రులను హెచ్చరిస్తున్నా. ఆటో కార్మికులు చనిపోయిన రోజు బీఆర్ఎస్ నేతలు ఎక్కడ ఉన్నారు? మంత్రి వర్గాన్ని కించపరిచిన వారిపై కార్యాచరణ ప్రకటిస్తాం.'

# ఎసిబికి చిక్కిన గ్రామ పాలనాధికారి

మొదటిపేజీ తరువాయి

కుంటల భూమి రిజిస్ట్రేషన్ కోసం భూభారతి యాప్ లో ఈ నెల 22న స్లాట్ బుక్ చేసుకున్నాడు. రిజిస్ట్రేషన్ పక్రియను పూర్తి చేసేందుకు జీపీవో రూ. 60 వేలు లంచం డిమాండ్ చేయగా.. అదే రోజు బాధితుడు రూ.40 వేలు చెల్లించాడు. కాగా మిగిలిన రూ. 20వేలను చెల్లిస్తేనే పని పూర్తవుతుందని చెప్పడంతో .. చేసేదేమీ లేక మళ్లీ రూ.15 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు సోమవారం రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. ఇందుకు సంబంధించి ఉన్నతాధికారుల ప్రమేయం ఉందా లేదా అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు డీఎస్పీ రమేశ్ తెలిపారు.

# బిఆర్ఎస్ చర్చిల్లో ప్రచారం

## - నిబంధనల ఉల్లఘనలతో మోసం - ఆధారలతో ఇసికి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 27 : బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఎన్నికల ఆర్వోకు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణెలిష్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కంప్లైంట్ చేశారు. కోడ్ ఉల్లంఘనలో భాగంగా చర్చిలకు వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు ఆధారాలను ఆర్వోకి అందజేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభ్యర్థి పేరు, ఫోటోతో కూడిన ఓటర్ స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై రిటర్నింగ్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేశామని మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చర్చిలలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు ఓటరు పోల్ చిట్టీలను పంచుతూ అడ్డంగా దొరికారని మండిపడ్డారు. ఆధారాలతో సహా రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగం చేసినట్టే.. ఇప్పుడు కూడా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు బరితెగిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడే కాదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ పొంగనాలు కొడుతున్నారాని ÷ర్ అయ్యారు. కేటీఆర్, హరీష్ దొంగతనం చేసి మాగంటి సునీతకు అంటగడుతున్నారని విమర్శించారు. సునీత గెలవడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేనట్టుందని.. ఓడిపోతారని తెలిసే పిచ్చి నాటకాలు వేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నిజాయితీగా ఎన్నికల్లో గెలిస్తే హర్షిస్తామని.. బీఆర్ఎస్ నేతలు సునీత మంచి కోసం పని చేయాలన్నారు. కేసీఆర్ గురించి మాట్లాడితే దుబాయ్ శేఖర్ అనే పిలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము ఏం చేసినా చెల్లుతుందని బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తన సొంత మీడియాలో ప్రకటనలు ఇస్తోందని.. వాటిని అభ్యర్థి లెక్కలో జమకట్టాలన్నారు. కాంగ్రెస్ క్యాండిడేట్ పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల రూల్స్ ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణెలిష్ మాట్లాడుతూ.. 'ఎన్నికలను ఆదర్శంగా నిర్వహించాలని మేం ప్రయత్నిస్తున్నాం. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం సరికాదు. చర్చిలలో ప్రచారం చేయడం తప్పు. పోల్ స్లిప్స్ పంచితే చర్యలు తీసుకోవాల్సిందే. జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్‌ను గెలిపించాలని నిర్ణయించుకున్నారు. దొంగ దారిలో గెలిస్తే చర్యలు తప్పకుండా ఉంటాయని హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో తెలంగాణా భవిష్యత్

మొదటిపేజీ తరువాయి

పెట్టి అధికారంలోకి వచ్చింది. మంత్రులు అవినీతిలో పోటీ పడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన మీద పట్టు కోల్పోయారు. ఐఏఎస్‌లు బలవంతంగా పదవి విరమణ చేసే పరిస్థితి వచ్చింది. బీసీ నినాదం ఎత్తుకుని రాహుల్ గాంధీ అభాసు పాలయ్యారు. మొసలి కన్నీరు కారుస్తున్నారు. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించింది రాహుల్ కుటుంబం. మోడీ ఓటు బ్యాంక్‌ను చీల్చే కుట్ర. బీసీలకు న్యాయం జరుగుతుంది అంటే అది మోడీ ప్రభుత్వంతోనేనని లక్ష్మణ్ అన్నారు. బీహార్‌లో ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో గెలువబోతుంది. జంగల్ రాజ్‌గా ఉన్నా బీహార్ ఇప్పుడు అభివృద్ధిలో దూసుకుపోతుంది.

రాహుల్ గాంధీ విదేశీ కుట్ర దారులతో చేతులు కలిపారు. దేశాన్ని మతాల పేరుతో విడగొట్టి ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొడుతున్నారు. ఓటు చోరీ నినాదం కాంగ్రెస్‌కి బూమరంగ్ అయింది. దొంగ ఓట్లను చేర్పించి దొంగే దొంగ అన్నట్టుగా కాంగ్రెస్ అరుస్తుంది. తెలంగాణలో ప్రజలు కాచుకుని చూస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పారదర్శకత, జవాబు దారి పాలన తెలంగాణలో కూడా రావాలని చూస్తున్నారని లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో భాజపా విజయానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నాంది కావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఉప ఎన్నికపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, శక్తి కేంద్ర ఇన్‌ఛార్జులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో మజ్లిస్-భాజపా మధ్యే పోటీ ఉంటుంది. ప్రజలు భాజపాకు ఓటేయకుంటే మజ్లిస్ సీట్లు 8 అవుతాయి. ఆ పార్టీని ఆపాలంటే భాజపాను గెలిపించాలి. జూబ్లీహిల్స్‌కు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి చేసిందేమీ లేదు. భాజపాను గెలిపించాలనే ఆలోచనలో ప్రజలు ఉన్నారని రామచందర్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాన్మరణం చెందారు. దీంతో జూబ్లీహిల్స్‌కు బైపోల్ అనివార్యమైంది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. ఫలితం మాత్రం నవంబర్ 14న విడుదల కానుంది. ఈ ఎన్నికలో కాంగ్రెస్-బీఆర్ఎస్-బీజేపీ నువ్వానేనా? అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ పోటీ పడుతున్నారు.

# ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌కి వచ్చి సినిమా నటులకంటే ఎక్కువ యాక్టింగ్ చేశారు. చిక్కడపల్లి సెంట్రల్ లైబ్రరీలో మెట్ల మీద కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారు. నిరుద్యోగులను వాడుకొని ఓట్లు, డబ్బులు తీసుకొని.. నిరుద్యోగ యువతీ యువకులను వదిలేశారు. నాడు రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి ఇదే యూసఫ్‌గూడా జూబ్లీహిల్స్‌లో ఆటో ఎక్కి ఆటో కార్మికులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. ఆటోనగర్, ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఆటోనగర్ అసలే లేదు. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచుతామని పత్తా లేదు. ఇస్తామన్న రూ.12 వేలకి దిక్కు లేదు. రాష్ట్రంలో ఉన్న 5 నుంచి 6 లక్షల ఆటోలకు కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క ఆటోకు రూ.24 వేలు బాకీ పడింది. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

ముఖ్యమంత్రి, మంత్రులు వాటాల కోసం తన్నుకుంటున్నారు. వాటికోసం పైసలు ఉన్నాయి. కానీ ఆటో కార్మికులకు నెలకు రూ.1000 ఇవ్వడానికి లేవా?. రేవంత్ రెడ్డి నెల నెల మూటలు మోస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నాడు. ఆటో డ్రైవర్లు అంటే ఎందుకు అంత చిన్న చూపు. లక్ష కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తున్నాం, లక్ష కోట్లతో ఫోర్త్ సిటీ నిర్మిస్తానంటున్నావు. కానీ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 ఇవ్వలేవా రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. మరోసారి రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తే శంషాబాద్‌లో ఆటోలతో నిరసన తెలుపుతాం. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో కార్మికుల బాధ తెలవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆటోల నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలు ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రూ.3 లక్షలు ఫీజు పెంచితే మద్యం టెండర్లపై రూ.3 వేల కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి. అందులో నుంచి రూ.1500 కోట్లు ఆటో కార్మికులకు ఇచ్చి వారిని కాపాడాలని డిమాండ్ చేచేశారు. ఇప్పటివరకు 161 మంది ఆటో కార్మికులు చనిపోయారు. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఇవ్వాలన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. తప్పకుండా మిమ్మల్ని కాపాడుకుంటాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆటో కార్మికులు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్‌ని ఓడించేలా పనిచేయండని పిలుపునిచ్చారు.

# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే.. ఇక్కడ అజారుద్దీన్‌నే రేవంత్ రెడ్డి కట్ చేసేశారన్ని ÷ర్ అయ్యారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. హైడ్రా గురించి రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నింపే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు. ఇది బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని అంటూ ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ అని చెప్పి పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాట తప్పిందని.. రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద రూ.లక్ష ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోందని ఆరోపించారు. మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని.. మైనార్టీ స్కూల్స్‌తో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారన్నారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారాని.. విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారని.. పదేళ్లలో ఎన్నో పనులు చేశారన్నారు. మోదీ స్కూల్లో చదివానని.. చంద్రబాబు కాలేజీకి వెళ్లానని.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని.. చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతున్నాడన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని.. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయని.. ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయని గుర్తు చేశారు. నోట్లు లెక్కపెట్టే మెషిన్‌లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారని. అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్ అంటూ విమర్శించారు.

# తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి

సాంకేతికంగా, బలంగా ఉండేలా రూపకల్పన చేస్తున్నామని పేర్కొ?న్నారు. నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణతో సమతౌల్యంగా ప్రాజెక్టు రూపకల్పనపై దృష్టి పెట్టామని వెల్లడించారు. తక్కువ పొడవు ఉన్న కాలువలు, టన్నెల్‌లతో నిర్మాణ వ్యయం తగ్గనుందని వివరించారు. పంప్ హౌస్‌ల సంఖ్య 15 నుంచి 10కి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పంప్ హౌస్ 30మెగావాట్ల సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగం తగ్గి,నిర్వహణ సులభతరం కానుందని చెప్పుకొచ్చారు. సుందిల్లా లింక్ ద్వారా ప్రాజెక్టు పర్యావరణపరంగా సానుకూల మార్గంలో ముందుకెళ్లనుందని తెలిపారు. కొత్త డీపీఆర్ కోసం భౌగోళిక, సాంకేతిక, పర్యావరణ సర్వేలు మళ్లీ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ డీపీఆర్ పూర్తయ్యాక రాష్ట్ర క్యాబినెట్ ముందుకు తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. తుమ్మిడి హట్టి బ్యారేజ్ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు నీరు, హైదరాబాదుకు తాగునీరు సరఫరా అందించడమ తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్ఘాటించారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లింపులు ఏవీ

మొదటిపేజీ తరువాయి

గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రైతులకు బేడీలు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల కాళ్లు పట్టుకునే దుస్థితికి తీసుకొచ్చిందన్నారు. రైతులు పండించిన పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని అమ్మలేని స్థితిలో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఉద్యోగులు, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది. రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతోంది. సాధారణ వ్యక్తికే కాదు.. పోలీసులకే రక్షణ లేకుండా పోయింది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. రౌడీ షీటర్లపై కేసులు ఎత్తివేస్తుంది. వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుంది. మజ్లీస్‌తో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం శాంతి భద్రతలను దెబ్బతీస్తోంది' అని రామచందర్‌రావు ఆరోపించారు.

# చిరంజీవి డీప్‌ఫేక్ కేసు

మొదటిపేజీ తరువాయి

కూడా పురోగతి ఉందని స్పష్టం చేశారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. మెగాస్టార్ చిరంజీవి ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలుగా మార్చి వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో దుండగులు పోస్ట్ చేశారు. దీంతో అవి వైరల్‌గా మారాయి. దీనిపై ఆయన వెంటనే సీపీ వీసీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కోర్టును సైతం ఆశ్రయించటంతో న్యాయస్థానం ఆదేశాలతో సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన పేరును దెబ్బతీసేలా డీప్‌ఫేక్ వీడియోలు రూపొందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మెగాస్టార్ చిరంజీవి కోరారు.

# రాహుల్‌ను విమర్శించే స్థాయి నీదికాదు

మొదటిపేజీ తరువాయి

రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 12000 ఇస్తామని మోసం చేసిందని దుయ్యబట్టారు. వెంటనే బాకీ పడ్డ రూ.24 వేలను ప్రతి ఆటో డ్రైవర్‌కి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

ఉందని అంచనా వేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మంచిర్యాల, నిర్మల్, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

# మహిళా అధికారులకు మంత్రుల వేధింపులు

మొదటిపేజీ తరువాయి

సంజయ్ కుమార్. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడారు. మహిళా అధికారులపై కాంగ్రెస్ మంత్రుల వేధింపులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులకే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులని వేధింపులకి గురిచేసిన ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు బండి సంజయ్ కుమార్. రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదా..? అని ప్రశ్నించారు. పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా..? అన్ని ÷ర్ అయ్యారు. ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. మహిళలు కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పుకొచ్చారు బండి సంజయ్ కుమార్. నెలకు రూ.2, 500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చేయాలని హెచ్చరించారు. సర్దార్ వల్లభాయిపటేల్ 150వ ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయి పటేల్ చరిత్ర తెలుసుకోవాలని బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# పూజల పేరుతో మత్తుమందు చల్లి దోపిడీ

మొదటిపేజీ తరువాయి

సంపాదించాలనే దురాశతో ఓ వ్యక్తి దొంగ 'బాబా' అవతారం ఎత్తి, తన ముఠాతో కలిసి మోసాలకు పాల్పడుతున్నాడు. వీరు అమాయకులను లక్ష్యం చేసుకుని, వారి సమస్యలు పరిష్కరిస్తామని నమ్మించి పూజల పేరుతో ఇళ్లకు వెళ్లేవారు. పూజ సాకుతో మత్తుమందు చల్లి బాధితులు అపస్మారక స్థితికి చేరుకోగానే.. వారి వద్ద ఉన్న నగదును ఉడాయించడం ఈ ముఠా పద్ధతి. ఈ దొంగ బాబాల బాగోతంపై సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి ముఠాలోని నలుగురు నిందితులను అరెస్టు చేశారు. అయితే, ముఠాలో ఉన్న మరొకరు పరారీలో ఉన్నారు. పోలీసులు ఈ ముఠా నుంచి కీలక సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. డబ్బుల కోసం మాయమాటలు, మత్తుమందులు, ఆఖరికి బెదిరింపులకు కూడా సిద్ధపడిన ఈ ముఠా భరతం పట్టడంతో దుండిగల్ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# డా. రాయలింగుకు ఏపిజె అబ్దుల్ కలాం జాతీయ అవార్డు



మంథని, అక్టోబర్ 27 (ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో తెలుగు అధ్యాపకుడిగా పనిచేస్తున్న డా. రాయలింగు ప్రతిష్టాత్మక "ఏపిజె అబ్దుల్ కలాం జాతీయ అవార్డు"ను అందు కున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన తొలి కవిగా గుర్తింపు పొందిన ఆయన, సాహిత్యరంగంలో, తెలుగు భాషాభివృద్ధి, సంస్కృతి పరిరక్షణలో విశేష సేవలు అందిస్తున్నారు.తెలుగు కవిత్వం, సాహిత్య రచనలతో పాటు విద్యా సేవ కార్యక్రమాలు, సామాజిక సేవలతో ప్రాధాన్యం సాధించిన డా. రాయలింగును సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. డా. రాయలింగు ప్రతిభను అభినందిస్తూ పలువురు సహాధ్యాపకులు, మిత్రులు, సాహిత్య వేత్తలు, విద్యాభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సాధించిన ఈ గౌరవం మంథని విద్యా, సాహిత్య రంగాలకు మరింత గుర్తింపును తెచ్చిందని అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# భారీ నుంచి అతి భారీ వర్షాలు అంచనా

**- రైతులు వరి కోతలు నిలిపివేయాలని వ్యవసాయ శాఖ హెచ్చరిక...**

ఓదెల.అక్టోబర్ 27(ఆకాంక్ష) :తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలలో 28, 29 తేదీలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పెద్దపల్లి జిల్లాలోని రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.ఓదెల మండల వ్యవసాయ అధికారుల ప్రకటన ప్రకారం ప్రస్తుతం ఎట్టి పరిస్థితిలోనూ వరి కోత పనులు ప్రారంభించరాదని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కోసిన ధాన్యం ఉన్నవారు వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించరాదని హెచ్చరించారు.భారీ వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన పరదాలు, కవర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. పంటను పండించడం ఎంత ముఖ్యమో, పంటను కాపాడుకోవడం అంతే అవసరమని అధికారులు స్పష్టం చేశారు.రాబోయే రెండు రోజులు రైతులు వాతావరణ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ శాఖ ఇచ్చే సూచనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.



# ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**- 123 పశువులకు టీకాల పంపిణీ**

మెదక్, అక్టోబర్ 27 (ఆకాంక్ష): మెదక్ జిల్లాలోని రామాయిపల్లి గ్రామంలో 7వ విడత జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాలుగు నెలల పైబడిన అన్ని పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. మొత్తం 123 పశువులకు టీకాలు వేయడం జరిగిందని అధికారులు తెలిపారు. గాలికుంటు వైరస్ ద్వారా వ్యాధి సోకే అవకాశం ఉందని, ఇది పశువుల ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తి, శారీరక స్థైర్యాన్ని తగ్గిస్తుందని అధికారులు హెచ్చరించారు. వ్యాధి సోకిన పక్షంలో పాడి రైతులకు ఆర్థిక నష్టం తప్పదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ... నాలుగు నెలల వయసు దాటిన దూడలకు, పెద్ద పశువులకు ఏడాదిలో రెండు సార్లు ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా టీకా వేయించుకోవాలి. దీని ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి పశువులు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ లక్ష్మి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాజిరెడ్డి, సిబ్బంది చిరంజీవి, గోపాలమిత్ర రామస్వామి, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల అమ్మవారి సన్నిధిలో అభిమన్య శశిరేఖ పరిణయం

**- పాపన్నపేట మండలం నాగ్సన్‌పల్లి గ్రామంలో సాంస్కృతిక వైభవం**





మెదక్. అక్టోబర్ 27(ఆకాంక్ష) : మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల దేవస్థానం భక్తులతో నిండి పోయింది. భక్తుల విశ్వాసానికి నిలయంగా నిలిచిన ఈ దేవ స్థానంలో సాయంత్రం సాంస్కృతిక చైతన్యాన్ని ప్రతిబింబించే "అభిమన్య శశిరేఖ పరిణయం" నాటకం ఆరంభమైంది. ఈ నాటకంలో స్థానిక గ్రామానికి చెందిన సింధు భూమయ్యతో పాటు కుటుంబ సభ్యులు, సోద రులు, సోదరీమణులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ నృత్యం, పాటలతో కూడిన ఈ నాటకానికి ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు.ఏడుపాయల అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు కూడా నాటకాన్ని వీక్షించి సాంస్కృతిక విలువలను తిరిగి జ్ఞాపకం చేసుకున్నారు. అంతరించిపోతున్న కళారూపాలకు మళ్లీ వైభవం తీసుకురావడంలో ఈ కార్యక్రమం ఒక ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభినందనలు తెలిపారు.సింధు భూమయ్య మాట్లాడుతూ, "గ్రామీణ కళాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించి, ఇలాంటి నాటక కళలను కొనసాగించేందుకు సహకరించాలి" అని కోరారు.ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణం భక్తులతో, ప్రేక్షకులతో కిటకిటలాడింది. వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 1979-84 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మెదక్ అక్టోబర్ 27 (ఆకాంక్ష): సుమారు నాలుగు దశాబ్దాల తర్వాత మెదక్ జిల్లా జోగిపేట డిగ్రీ కళాశాలలో 1979-1984 బ్యాచ్‌కు చెందిన బీఎస్సీ, బిజెడ్‌సి గ్రూప్ పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. సుమారుగా 41 సంవత్సరాల తర్వాత జరిగిన ఈ సమ్మేళనంలో సుమారు 40 నుండి 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావి కోటి రామ్ పంతులు మాట్లాడుతూ, "నేటి కాలంలో కంప్యూటర్లు, టీవీలు, చరవాణిలతో ప్రతి ఒక్కరి జీవితం బిజీగా మారింది. అయితే చరవాణిలో మాట్లాడుకోవడం ఒకటే గానీ, ఇలా అందరం ఒకేచోట కలుసుకుని మనస్పర్థలు పంచుకోవడం మనసుకు ప్రశాంతత ఇస్తుంది. అందుకే ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశాం" అని తెలిపారు.పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని పాత రోజులను గుర్తుచేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. "ఇది మరువలేని జ్ఞాపకంగా మిగిలిపోతుంది" అని వారు భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగగా, చివరగా అందరూ భవిష్యత్తులో తరచుగా ఇలాంటి సమ్మేళనాలు నిర్వహించాలని నిర్ణయించారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం

**- చట్టాలపై అవగాహన పెంచుకోవాలి**

**- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి**



పెద్దపల్లిటౌన్,అక్టోబర్ 27 (ఆకాంక్ష ): మాదక ద్రవ్యాల రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు సంఘటితంగా పోరాటం చేయాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి పిలుపునిచ్చారు. సోమవారం మంథని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా నశాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వప్నారాణి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను డ్రగ్స్ అనే మహమ్మారి నుండి రక్షించాలంటే చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, పిల్లలను క్రమశిక్షణతో, మానసిక ధైర్యంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి, చెడు వ్యసనాలకు దూరంగా ఉంచాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై పిల్లలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు.మున్సిపల్ కమీషనర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ల వాడకంతో యువత మానసిక ఒత్తిడికి గురవుతూ చెడు వ్యసనాలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ భూతాన్ని కూకటి వేళ్లతో పీకి సమాజాన్ని మాదకద్రవ్యాల నుండి విముక్తం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహిళలు డ్రగ్స్ మూలంగా సమాజంలో కోల్పోతున్న జీవితాలకు అద్దం పట్టేలా వేసిన రంగవళ్ళు ఆకట్టుకున్నాయి. అనంతరం న్యాయమూర్తి స్వప్నారాణి, కమిషనర్ వెంకటేష్ విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనరల్ స్పెషలిస్ట్ సుచరిత, మెప్మా ఇన్‌చార్జి టిఎంసి స్వప్న, మెప్మా మహిళా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం: సీఐ శ్రీనివాసరావు

బెల్లంపల్లి.అక్టోబర్27(ఆకాంక్ష) : బెల్లంపల్లి పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో సోమవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐ కె. శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.పోలీసు అమరవీరులు సమాజ రక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేయడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. విద్యార్థులు మంచి స్నేహాలు పెంచుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. వాటి నివారణలో ప్రతి విద్యార్థి పోలీస్ శాఖకు తోడ్పాటుగా నిలవాలని పిలుపునిచ్చారు.విద్య యొక్క ప్రాముఖ్యత, క్రమశిక్షణ, నైతికతలతో కూడిన వ్యక్తిత్వం విద్యార్థులను సమాజానికి ఆదర్శంగా నిలబెడుతుందని సీఐ శ్రీనివాసరావు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో "పోలీస్ అమరవీరుల త్యాగాలు %-% మన స్ఫూర్తి" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, సిబ్బంది, పోలీస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగింది.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి, అక్టోబర్ 27(ఆకాంక్ష) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణుసంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన దార సతీష్ గ్రామంలోని సర్వే నెంబర్ 563 లో గల 16 గుంటల ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన మంథని లక్ష్మీ అలియాస్ సంధ్య లొంగిపోయిన నక్సలైట్ పునరావాసం క్రింద జీవనోపాధి కోసం కుక్కల గూడూరు గ్రామ శివారు సర్వే నెంబర్ 309 లో 5 ఎకరాల భూమి కేటాయించి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన భోజరాజు తన బాగోగులు పట్టించుకోకుండా ఇంటిలో నుండి గెంటేసిన తన కుమారుడు శ్రీధర్ పై తల్లిదండ్రులు వృద్ధులు పోషణ సంక్షేమ చట్టం కింద చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కమాన్ వాడ వాస్తవ్యులు వేణు మాధవ్ కమర్షియల్ ఏరియా లోని వెనకాల స్థలం చిత్తడిగా ఉందని, అందులో నుండి పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని, అక్కడ చిత్తడి లేకుండా శుభ్రం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ప్రైవేట్ ఆస్పత్రులపై ఆకస్మిక తనిఖీలు

### - రిజిస్ట్రేషన్ లేని రెండు ఆస్పత్రులు గుర్తింపు...
### - నోటీసులు జారీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వి. వాణిశ్రీ



మంథని, అక్టోబర్ 27 (ఆకాంక్ష): మంథని పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినికల్ ల్యాబ్‌లపై సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వి. వాణిశ్రీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ పత్రాలు, టారిఫ్ బోర్డు ప్రదర్శన, రికార్డుల సంరక్షణ, మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది అర్హత వంటి అంశాలను విపులంగా పరిశీలించారు. తనిఖీలలో రెండు ప్రైవేట్ ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ లేనట్లు, మరో ఆసుపత్రి చిరునామా మార్పు వివరాలు రిజిస్ట్రేషన్ రికార్డుల్లో సవరించని విషయాన్ని గుర్తించినట్లు ఆమె తెలిపారు. ఈ ఆసుపత్రులకు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. వాణిశ్రీ మాట్లాడుతూ, "మంథని సహా జిల్లా వ్యాప్తంగా నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటాం. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ – 2010 మరియు రూల్స్ – 2022 ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించడమే మా ప్రాధాన్యం" అని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీ రాములు, వైద్య అధికారి డా. లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ పద్ధతిలో పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు

### - అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ







పెద్దపల్లిటౌన్, అక్టోబర్ 27 (ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లాలో మద్యం (ఏ-4) షాపుల కేటాయింపును పూర్తిగా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో నిర్వహించామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ తెలిపారు. సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్‌లో మద్యం షాపుల కేటాయింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం 74 ఏ-4 మద్యం షాపులకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం గౌడ కులానికి 13, ఎస్సీ వర్గానికి 8 షాపులు రిజర్వ్ చేశామని వివరించారు. లాటరీ ప్రక్రియను దరఖాస్తుదారుల సమక్షంలో పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని, మొత్తం 1507 దరఖాస్తులు అందాయని తెలిపారు. కేటాయింపు ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయబడిందని, షాపులు పొందిన వారు ప్రభుత్వం నిర్ణయించిన ఎక్సైజ్ టాక్స్‌లో ఆరో వంతు పన్ను తక్షణమే చెల్లించి కన్ఫర్మేషన్ లేఖ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, దరఖాస్తుదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో రైతు నేస్తం కార్యక్రమం


### - హైదరాబాద్ నుండి పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై సలహా...




దెల. అక్టోబర్ 27(ఆకాంక్ష) : రైతుల అవగాహన కోసం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే 'రైతు నేస్తం' కార్యక్రమం మంగళవారం జిల్లాలోని రైతు వేదికల్లో ప్రదర్శించబడనుంది. వానకాలం పండించిన పత్తి, మొక్కజొన్న పంటల కొనుగోళ్లపై సలహాలు, సూచనలు అందించడానికి హైదరాబాద్ నుండి వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ గోపి ఐఏఎస్ దృశ్య%-%శ్రావణ మాధ్యమం ద్వారా రైతులతో మాట్లాడనున్నారు. ఈ కార్యక్రమం మండలంలోని గుండ్లపల్లె, పోత్కపల్లి, ఓదెల రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారంగా జరుగుతుంది. రైతులు పత్తి, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకు విక్రయించే విధానంపై, మార్కెట్ పరిస్థితులపై స్పష్టమైన సూచనలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో హాజరై ఈ సదస్సు ద్వారా పంటల విక్రయానికి సంబంధించిన తగు మార్గదర్శకాలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. రైతుల ఆదాయం పెంపుదల దిశగా ఈ కార్యక్రమం ఉపయోగకరమవుతుందని భాస్కర్ అభిప్రాయపడ్డారు.

# తుపాన్ ప్రభావం నేపథ్యంలో పంటలపై అప్రమత్తంగా ఉండాలి

### - రెండు రోజుల పాటు పంట కోతలు వాయిదా వేయాలి
### - 100 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు
### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి







పెద్దపల్లి, అక్టోబర్ 27 (ఆకాంక్ష):రాబోయే రెండు రోజుల పాటు తుపాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రైతులు అప్రమత్తంగా ఉండాలని, పంట నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కె. రామకృష్ణారావు కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లా కలెక్టర్లతో పత్తి, ధాన్యం, మొక్కజొన్న పంటల కొనుగోలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా తరఫున అదనపు కలెక్టర్ డి. వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తుపాన్ కారణంగా కురిసే వర్షాల వల్ల పంటలకు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని, 100 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్లను ఆదేశించారు. పంట కొనుగోలు ప్రక్రియలో మౌలిక వసతుల కొరత ఉంటే వెంటనే నివేదించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు సజావుగా సాగాలని అన్నారు. పంట కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం, అక్రమాలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాల వారీగా పంటల కొనుగోలు స్థితిని సివిల్ సప్లై కమిషనర్ దృష్టికి నిరంతరం తీసుకువస్తూ సమన్వయం కొనసాగించాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తూర్పు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు రెండు రోజుల పాటు పంట కోతలు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన పంటలు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తేమ శాతం 12 శాతం లోపు ఉన్న పత్తిని మాత్రమే సిసిఐ కేంద్రాలు కొనుగోలు చేస్తాయని చెప్పారు. మొక్కజొన్న, ధాన్యం వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే వెంటనే కొనుగోలు చేయాలని, వాహనాల కొరత రాకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో సోయాబీన్ పంటల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. సీఎస్ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం మద్దతు ధరకు రైతుల వద్ద నుంచి పెద్దఎత్తున పంటలను కొనుగోలు చేస్తుందని తెలిపారు. రాబోయే 45 రోజుల్లో ధాన్యం కొనుగోలు ఉధృతంగా కొనసాగనుందని చెప్పారు. వర్షాల ప్రభావంతో పంటలకు నష్టం జరగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొన్ని జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే సమాచారం అందిందని, వాస్తవాలు నిర్ధారించి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశించారు. పత్తి కొనుగోలులో కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ వ్యవస్థను కొనసాగిస్తున్నామని, రైతుల మొబైల్ నంబర్లు అప్డేట్ చేయించి షెడ్యూల్ ప్రకారం కొనుగోలు జరిగేలా చూడాలని చెప్పారు. కౌలు రైతుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసుకునే సౌకర్యం యాప్‌లో కల్పించామని, వారు తమ వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలని సీఎస్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రవాణా శాఖ అధికారులు, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీసీపీ ఎ. భాస్కర్

### - పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు




బెల్లంపల్లి, అక్టోబర్ 27 (ఆకాంక్ష):మంచిర్యాల జిల్లా డీసీపీ ఎ. భాస్కర్ సోమవారం నాడు వార్షిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, కేసు ఫైళ్లు, రికార్డు నిర్వహణ పద్ధతులను సమీక్షించారు. తనిఖీ సందర్భంగా పోలీస్ సిబ్బందితో మాట్లాడిన డీసీపీ ఎ. భాస్కర్ పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, అనుమానితులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, పిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని రిసెప్షన్ ఆఫీసర్ మరియు సిబ్బందిని ఆదేశించారు. అలాగే సైబర్ నేరాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల దందా, పోక్సో చట్టం అమలు, షీ టీమ్స్ మరియు భరోసా సెంటర్ సేవల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. 100 డయల్ సేవలు సమర్థంగా పనిచేయాలన్నారు. తనిఖీ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన డీసీపీ, ఎస్సై బి. రామకృష్ణను మరియు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ ఏ. రవికుమార్, రూరల్ సీఐ హనోక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

### - సీఐ శ్రీనివాసరావు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో వ్యాసరచన పోటీలు

బెల్లంపల్లి.అక్టోబర్ 27(ఆకాంక్ష) : పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐ శ్రీ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. బెల్లంపల్లి గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...విద్య మనిషి జీవితాన్ని మలిచే శక్తి అని, మంచి స్నేహితులను ఎంచుకోవడం, క్రమశిక్షణతో జీవించడం విద్యార్థి జీవితానికి బలమని చెప్పారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని, వాటి నుండి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆంటీ డ్రగ్స్ అవగాహనపై కూడా ప్రత్యేకంగా ప్రసంగిస్తూ, సమాజంలో యువతకు పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలలో చైతన్యం పెంపొందించడమే తమ ప్రధాన ధ్యేయమని వివరించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ అంజయ్య, సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.



# పరామర్శ

వెంకటాపూర్, అక్టోబర్ 27 (ఆకాంక్ష న్యూస్):మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్వర్ చారిటబుల్ ట్రస్టు & ఫౌండేషన్ వ్యవస్థాపకులు తస్లీమా మహ్మద్ గారు, వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన కూరేళ్ళ రాజయ్య విద్యుత్ షాక్ తో మరణించారు. సోమవారం రాజయ్య దశదిన కార్యక్రమానికి వెళ్ళిన తస్లీమా అతడి చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు, రాజన్న మరణం బాధాకరమని,కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. తస్లీమా వెంట తదితరులు ఉన్నారు.

# మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



వరంగల్/ వర్ధన్నపేట/అక్టోబర్ 27(ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ లో మరియు దమ్మన్నపేట గ్రామంలో మహిళ సంఘాల ద్వారా నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య,వర్ధన్నపేట తహశీల్దార్ విజయసాగర్,సివిల్ సప్లై సంధ్యారాణి,,డిసిఎస్ఓ కృష్ణయ్య, డీపీఎం దాసు,ఏ.పి.ఎం రమణాచారి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, ఐనవోలు దేవస్థానం ఛైర్మన్ కమ్మగొని ప్రభాకర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న,గడ్డం సమ్మయ్య గౌడ్,కాంగ్రెస్ శ్రేణులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కూర వండలేదని అడిగినందుకు భార్య ఆత్మహత్య



జగిత్యాల జిల్లా, అక్టోబర్ 27 (ఆకాంక్ష న్యూస్): జగిత్యాల జిల్లాలో ఇంట్లో కూర వండలేదని భర్త ప్రశ్నించడంతో మనోజ (27) అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. తొమ్మిదేండ్ల క్రితం సుధాకర్‌తో వివాహం జరిగిన ఈమెకు ముగ్గురు పిల్లలున్నారు. అక్టోబర్ 25 రాత్రి భోజనం సమయంలో కూర లేకపోవడంతో ఎందుకు వండలేదని ప్రశ్నించాడు. దీంతో ఆమె బెడ్రూంలోకి వెళ్లి గడియవేసుకుంది. తలుపు ఎంత కొట్టినా తీయకపోవడంతో స్థానికుల సాయంతో పగులగొట్టి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లక్ష కోట్లు అప్పు తెచ్చి ఏం చేస్తున్నారు?

## - సొంత ప్రభుత్వం పై కాంగ్రెస్ ఎమ్మెల్యే విమర్శలు



తెలంగాణ, అక్టోబర్ 27 (ఆకాంక్ష న్యూస్): లక్ష, రెండు లక్షల పనులకు కూడా మా దగ్గర నిధులు లేవు. ఎమ్మెల్యేలుగా మా పరిస్థితి చెప్పుకోలేకుండా దారుణంగా ఉంది. నిధులు లేక ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరగలేక పోతున్నారు.. పెళ్లికి, పేరంటానికి పోవుడు తప్ప చేసేది ఏం లేదు %-%కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

# త్యాగానికి ప్రతిరూపం రక్తదానం

## - రక్తదానం చేయండి సేవ దృక్పథాన్ని చాటండి...

## - వర్ధన్నపేట ఎస్.ఐ సాయిబాబు



వరంగల్, వర్ధన్నపేట, అక్టోబర్ 27(ఆకాంక్ష న్యూస్) : దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, సామాజిక సేవలో భాగస్వామ్యం అయ్యేందుకు వెస్ట్ జోన్ పోలీస్ శాఖ సిద్ధమైంది. వెస్ట్ జోన్ పరిధిలోని వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గారి ఆదేశాల మేరకు అమరవీరుల దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 29న పాలకుర్తిలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎస్.ఐ. సాయిబాబు యువతకు పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల దినోత్సవం కేవలం వారిని స్మరించుకునే రోజు మాత్రమే కాదని, వారి త్యాగ స్ఫూర్తిని మనం ఆచరించే రోజని. శాంతి భద్రతల పరిరక్షణలో వారు చేసిన మహత్తర త్యాగానికి మన వంతు నివాళిగా, సమాజానికి ఉపయోగపడే ఒక గొప్ప కార్యక్రమం అదే మెగా రక్తదాన శిబిరం అని తెలిపారు. యువతరం అంటే శక్తికి, ఉత్సాహానికి ప్రతిరూపం. లిఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడుతుంది. మీరు ఇచ్చే కొద్దిపాటి రక్తం.. అత్యవసర చికిత్స కోసం ఆసుపత్రులలో ఎదురుచూస్తున్న ప్రాణాపాయ స్థితిలోని వారికి, రోడ్డు ప్రమాద బాధితులకు, ముఖ్యంగా నిరంతరం రక్తం అవసరమైన తలసేమియా వంటి వ్యాధిగ్రస్తులైన చిన్నారులకు పునర్జన్మ అవుతుంది.అక్టోబర్ 29న పాలకుర్తిలోని బసారత్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి వర్ధన్నపేట యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని. పోలీస్ సిబ్బందితో కలిసి యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లినవారు అవుతారని ఎస్.ఐ సాయిబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రావిరాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ టెంపుల్ నూతన పాలకవర్గం

## - ఆలయ కమిటీలోనూ అన్ని వర్గాలకు అవకాశం: కెఎల్ఆర్

## - కొలువుదీరిన రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ గుడి పాలక వర్గం

## - ఆలయ విశిష్టత, అభివృద్ధి పెరిగేలా చూడాలి: కిచ్చెన్న



రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం ,అక్టోబర్ 27, (ఆకాంక్ష న్యూస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల ఎల్లమ్మ తల్లి ఆలయంలో కెఎల్ఆర్ మాట్లాడుతూ... సామాజిక ధృక్పథంతో అన్ని వర్గాల వారికి ఆలయ కమిటీలో ప్రాధాన్యత కల్పించామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయ కమిటీ పాలకవర్గం ఇవాళ కొలువుదీరింది. గుడి శాశ్వత ఛైర్మన్ రెడ్డిగళ్ల రత్నం సహా ఆరుగురు కమిటి సభ్యులు గొనేమోని బాలరాజ్, తొండేటి గోవర్ధన్ రెడ్డి, పటోళ్ల అర్జున్, ఎరుకల శ్రీలత, మద్దుల చంద్రశేఖర్ రెడ్డి, కొటగళ్ల పల్లవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేఎల్ఆర్... పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవాలయానికి మంచి పేరు, అభివృద్ధి, ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిజాయితీ, దైవభక్తితో పని చేసి ప్రతీ భక్తుడికి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనభాగ్యం కలిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ రావు, దేవాదాయశాఖ అధికారి ప్రణీత్ సహా డైరెక్టర్ల కుటుంబసభ్యులు, కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొని సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు.

# హ్యూమన్ రైట్స్ అండ్ ఆంటీ కరప్షన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనిల్ కాందారి నియామకం



తెలంగాణ, అక్టోబర్ 27 (ఆకాంక్ష న్యూస్): మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన దిశగా విశేష కృషి చేస్తున్న హ్యూమన్ రైట్స్ అండ్ ఆంటీ కరప్షన్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనిల్ కాందారి నియమితులయ్యారు. ఈ నియామకాన్ని సంస్థ ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ బయ్యపునేని వెంకటేశ్వర్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ సేవా రంగంలో అనిల్ కాందారి కృషి ప్రశంసనీయం. పేదల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం, అవినీతి నిరోధం వంటి అంశాల్లో ఆయన చూపిన చొరవ ఆదర్శనీయం. ప్రభుత్వ విధానాల్లో పారదర్శకత, ప్రజలకు న్యాయం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఆయన రాష్ట్రవ్యాప్తంగా సమర్థంగా నాయకత్వం వహిస్తారని మా విశ్వాసం అని తెలిపారు. అనిల్ కాందారి నియామకంతో సంస్థ కార్యకలాపాలు రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు విస్తరించనున్నట్లు ఆయన చెప్పారు. అవినీతి వ్యతిరేక పోరాటానికి యువతను, సామాజిక సేవకులను కలుపుకుంటూ కొత్త ఆలోచనలతో సంస్థ ముందుకు సాగనుందని వివరించారు. ఈ సందర్భంగా అనిల్ కాందారి మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కేవలం ఒక ఉద్యమం కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. ప్రజలతో నేరుగా కలసి వారి సమస్యలు వినిపించి, న్యాయం సాధించే దిశగా కృషి చేస్తాను. అవినీతి నిర్మూలన, బాధితులకు న్యాయం చేకూర్చే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపడతాను అని తెలిపారు. అనిల్ కాందారి నియామకంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, సామాజిక సేవకులు,సంస్థ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.




# అంతిమ యాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న

ములుగు జిల్లా,ఏటూరునాగారం, అక్టోబర్ 27(ఆకాంక్ష న్యూస్) : ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుండారపు రాజు గారి తండ్రి గారు కీ,, శే,, గుండారపు ముత్తయ్య గారు అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు ఏటూరునాగారం చేరుకొని గుండారపు ముత్తయ్య గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నారపు నాగార్జున, శ్రీనివాస్ రెడ్డి, ములుగు రాజన్న,ఏంపెల్లి రాజు, పడిదల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# భార్యాభర్తలకి వరించిన అదృష్టం


## - వైన్స్ లక్కీడ్రా లో రెండు షాపులు గెలుపొందిన దంపతులు





తెలంగాణ, అక్టోబర్ 27 (ఆకాంక్ష న్యూస్): మద్యం పాలసీ 2025 -2027 సంవత్సరంనకు లాటరీ పద్ధతిలో మద్యం షాప్ కేటాయింపు కార్యక్రమంలో నాని గార్డెన్ లో సోమవారం జరిగింది ఈ లాటరీలో నర్సంపేట చెందిన గంప రాజేశ్వర్ గౌడ్ మరియు ఆయన సతీమణి గంప సాంబలక్ష్మి ఇద్దరికీ అదృష్టం వరించింది షాప్ నెంబర్ 5 మరియు 38 నర్సంపేట పరిధిలో గెలుపొందారు ఈ సందర్భంగా తమకు లక్కీ డ్రా ద్వారా మద్యం షాపులు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

# భార్యాభర్తలను వరించిన అదృష్టం



సూర్యాపేట , అక్టోబర్ 27 (ఆకాంక్ష న్యూస్): జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తీసిన మద్యం టెండర్ల డ్రాలో భార్యాభర్తలను అదృష్టం వరించింది. జిల్లాలో 93 దుకాణాలకు 2070 దరఖాస్తులు చేసుకోగా సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ డ్రా పద్ధతిలో దుకాణాలను ఎంపిక చేశారు. వీటిలో వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన ఎలికట్టి భరత్ కు గెజిట్ నెంబర్ 21లో ఆయన భార్య శ్రావణికి గెజిట్ నెంబర్ 13 లో షాపులు దక్కించుకున్నారు. వందల టెండర్లలో భార్యాభర్తలకు షాపులు దక్కడంతో పలువురు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# హలో బహుజన -ఛలో ఇందిరాపార్క్

**- నవంబర్ 1న జరిగే విశాల ధర్నా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**- బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తారా లేదా మీ కుర్చీలను ఖాళీ చేయండి**





జనగాం, అక్టోబర్ 27(ఆకాంక్ష న్యూస్) : బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం,42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,నవంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద విశాల ధర్నా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమాన్ని బహుజన సంఘాలు,విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అంబేద్కర్ చౌరస్తాలోని గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నీర్మల రత్నం,జిల్లా ఇన్చార్జి జేరిపోతుల మల్లయ్య పాల్గొని హలో బహుజన -ఛలో ?ఇందిరాపార్క్ అంటూ రాష్ట్రంలో జనాభా నిష్పత్తికి అనుగుణంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేస్తున్నాయని అన్నారు. బీసీల ఆశయాలను,ఆకాంక్షలను విస్మరించి,అధికారంలో ఉన్న పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకే బీసీలను పరిమితం చేస్తున్నాయి. ఈ రిజర్వేషన్ల అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో,బహుజనులు తమ హక్కుల కోసం వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆనాడు బిఎస్పీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షీరామ్ మండల్ కమిషన్ రిపోర్ట్ ను తక్షణమే అమలు చేస్తారా లేదా మీ కుర్చీలను ఖాళీ చేయండి అనే నినాదంతో పోరాటం 48రోజులపాటు న్యూఢిల్లీలో భారీ ధర్నా చేయడం ద్వారా బీసీలకు 27శాతం రిజర్వేషన్స్ అమలాయ్యాయని వారు గుర్తుచేశారు. మాన్యవర్ కాన్షీరామ్ గారి స్ఫూర్తితో వారు గోంతేతినా నినాదంతోనే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను సాధించే వరకు పోరాటం చేస్తుందని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన రాజు ముదిరాజ్,జిల్లా ఈసీ మెంబర్ తాండ్ర లావణ్య,జనగామ నియోజకవర్గం అధ్యక్షురాలు గంధమాల నవనీత, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్,నాయకులు చిలుముల అర్జున్,తాండ్ర సిద్ధులు,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





ములుగు జిల్లా,అక్టోబర్ 27(ఆకాంక్ష న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 61 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 19, గృహ నిర్మాణ శాఖకు 10 పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 04, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలో పీసా గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలి

**- కోడిపే నయోమి, జై ఆదివాసీ యువశక్తి మహిళా అధ్యక్షులు ములుగు జిల్లా**




ములుగు జిల్లా, అక్టోబర్ 27(ఆకాంక్ష న్యూస్): ఏటూరునాగారం లో ఈసం ఇందు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జై ఆదివాసి యువశక్తి మహిళా జిల్లా అధ్యక్షులు కోడిపే నయోమి మాట్లాడుతూ ప్రతి ఐటీడీఏల పరిధిలో 5 సంవత్సరాలకు ఒకసారి ఐటీడీఏ పీఓ గారు పీసా చట్టం ప్రకారం డిప్యూటీ తహసీల్దార్ కంటే తక్కువ ర్యాంక్ కానటువంటి ప్రభుత్వ ఉద్యోగిని నియమిస్తూ ప్రతీ గ్రామానికి ఒక పీసా ఉపాధ్యక్షుడిని, పీసా కార్యదర్శిని మరియు సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. చివరిసారిగా ఎన్నుకున్న కమిటీల కాలపరిమితి అయిపోయి 11 నెలల కాలం అయిపోయినా ఐటీడీఏ పీవో గారు ఇప్పటివరకు పీసా గ్రామ కమిటీలు వేయకుండా కాలయాపన చేస్తూ ఇసుక సొసైటీలకు, వైన్స్ షాపులకు మరియు ఇతర పనులకు కమిటీలు లేకుండానే చట్ట విరుద్ధంగా అధికారులను గ్రామాలకు పంపించి ఆదివాసుల హక్కులకు భంగం కలిగే విధంగా పీసా గ్రామసభలు నిర్వహించడం చూస్తే ఐటీడీఏ పీవో గారు మరియు కలెక్టర్ గారికి ఆదివాసి చట్టాల మీద గౌరవం లేదని, ఆదివాసుల చట్టాలను ఏజెన్సీ లోని గిరిజనేతరులకు చుట్టాలుగా మార్చారని స్పష్టంగా కనిపిస్తోంది అని వాపోయారు. అలాగే పీసా కమిటీలు లేకుండా ఎలా పరిపాలన చేస్తారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి పీసా కమిటీలు ఏర్పాటు చేసిన తర్వాతనే పీసా గ్రామసభలు నిర్వహించాలని లేని పక్షంలో జై ఆదివాసి యువశక్తి ఆధ్వర్యంలో దశలవారి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈసం ఇందు, జై ఆదివాసీ యువశక్తి జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం భారతి, మరియు సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం

జనగామ జిల్లా , పాలకుర్తి అక్టోబర్, 27 (ఆకాంక్ష న్యూస్): పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువు శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా తొలి సోమవారం కార్తీక దీపోత్సవం వైభ వంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాల్గొన్న మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు, పర్యవేక్షకులు కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క





ములుగు జిల్లా, అక్టోబర్ 27 (ఆకాంక్ష న్యూస్): మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండం రవీందర్ రెడ్డి గారిని ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది . ఈ రోజు ములుగు జిల్లా కేంద్రంలోని %ణా=% ఫంక్షన్ హాల్ లో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు పాల్గొని చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి గారికి కార్యవర్గ సభ్యులకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్ట పడి పని చేసిన వారికి గుర్తిపు వాటంతట అవే వస్తాయని పార్టీ కోసం పని చేసిన వారిని పార్టీ ఎప్పుడూ మరిచిపోదని అన్నారు. కొండం రవీందర్ రెడ్డి గారు గతంలో మండల పార్టీ అధ్యక్షునిగా కూడా పని చేశారని వారికి ఆత్మ కమిటీ చైర్మన్ పదవి రావడం సంతానంగా ఉందన్నారు ఆత్మ కమిటీ చైర్మన్ గా,కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయిన వారు రైతులకు కావలసిన సేవలు అందించి వారికి అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చాలని చూసించారు ఆత్మ కమిటీలో ఎన్నికయిన వారందరికీ మరొక సారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య గారు,టిపిసిసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి గారు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు,రాష్ట్ర నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ నాయకులు,యూత్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు మహిళ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు చైర్మన్లు డైరెక్టర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీమతి కొండా సురేఖ






వరంగల్, అక్టోబర్ 27 (ఆకాంక్ష న్యూస్): వరంగల్ లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్ లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించిన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ. పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, సిసిఐ జనరల్ మేనేజర్ మోహిత్ శర్మ, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,డిసిఓ నీరజ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు.

# నెల్లుట్ల ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం యువకుడు మృతి, మరో యువకుడికి తీవ్ర గాయాలు

**- గతంలో కూడా నెల్లుట్ల ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద అనేక ప్రమాదాలు జరిగాయి: స్థానికులు, వాహనదారులు**



జనగాం జిల్లా లింగాలగణపురం, అక్టోబర్ 27 (ఆకాంక్ష న్యూస్): జనగాం జిల్లా లింగాలగణపురం మండల పరిధి నెల్లుట్ల ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద బైక్, లారీ ప్రమాదంలో మృతి చెందిన యువకుడు రఘునాథపల్లి మండలం కంచనపల్లికి చెందిన సంజయ్ గా గుర్తించారు. తీవ్ర గాయాలైన యువకుడు లింగాలఘణపురం మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బూడిద ప్రసాద్ గుర్తించారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ తరలించినట్లు సమాచారం. నెల్లుట్ల బ్రిడ్జి వద్ద ప్రమాదకరంగా ఉ ందని గతంలో కూడా ఎంతో మందిచనిపోయారని పలువురు ఆరోపిస్తున్నారు.

# ఆరోగ్యం

### రాత్రి పడుకునే ముందు ఈ పదార్థం తింటే చాలు

# ఇక రేస్ గుర్రమే!



ప్రతి ఒక్కరి వంటగదిలో ఉండే వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. అలాంటి ఒక సుగంధ ద్రవ్యమే లవంగం. దీనిని ఆయుర్వేదంలో ఒక అద్భుతమైన మూలకంగా పరిగణిస్తారు. ఈ లవంగం వలన అనేక ప్రయోజనాలు దొరుకుతాయి. శరీరానికి వీటి వల్ల అనేక మేలు జరుగుతుంది. చాలా మంది కూరల్లో ఇవి వస్తే తీసి పడేస్తారు. కానీ వీటిని తినడం వల్ల అనేక వైరల్ వ్యాధుల బారి నుంచి తప్పించుకోవచ్చు. అయితే ఈ స్టోరీలో లవంగాల వలన ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు దొరుకుతాయి? వీటిని ఏ విధంగా వినియోగించాలి అనేది తెలుసుకుందాం.

**జీర్ణ సమస్యల నుంచి ఉపశమనానికి**

ఎన్నో సంవత్సరాలుగా లవంగాలను ఆయుర్వేదంలో గొప్ప ఔషధంగా వినియోగిస్తున్నారు. లవంగాలను రాత్రి పడుకునే ముందు రెండు లవంగాలు తీసుకుంటే జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందొచ్చట. లవంగాలు తీసుకోవడం వలన జీర్ణక్రియ మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యల బారి నుంచి బయటపడొచ్చు. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లవంగాలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చాలా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. అలాగే జలుబు, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. దగ్గు, జలుబు కారణంగా ఎవరైనా బాధపడితే లవంగాలు తీసుకోవడం వలన భారీగా ఉపయోగం పొందొచ్చని ఆరోగ్య నిపుణులతో పాటు, ఆయుర్వేద నిపుణులు కూడా సూచిస్తున్నారు.

చిగుళ్ల సమస్య పరిష్కారానికి లవంగంలో యూజినాల్ అనే పదార్థం ఉంటుంది. ఇది పంటి నొప్పి, చిగుళ్ల వాపు వంటి సమస్యలను దూరం చేస్తుంది. అందుకే చాలా మంది టూత్ పేస్ట్‌లో లవంగాలు ఉన్న పేస్ట్‌ను తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. వీటిని తీసుకోవడం వలన దంతాలకు మంచి ఉపయోగాలు కలుగుతాయి.

**నిద్ర మెరుగుపడుతుంది**

లవంగాలను తీసుకోవడం వలన నాడీ వ్యవస్థ ప్రశాంతంగా ఉంటుంది. దీని కారణంగా రక్త ప్రసరణ సరిగ్గా జరగడంతో పాటు నిద్ర కూడా మంచిగా పడుతుంది. దీంతో ఆరోగ్యం కూడా బాగుంటుంది. అందుకే రాత్రుళ్ళు రెండు లవంగాలు వేసుకొని పడుకోవడం వలన నిద్ర మంచిగా పడుతుందని వైద్యులు చెబుతుంటారు.

## బీట్‌రూట్ ఇడ్లీ..

ఇడ్లిలలో చాలా రకాలు ఉటాయి. ప్రతి ఒక్కరికీ ఇవి ఎంతో ఇష్టమైన అల్పాహారం. వీటిని చేసుకోవడం కూడా సులభం. అలాగే సులువుగా అరిగిపోతాయి కూడా. అయితే మీరెప్పుడైనా బీట్‌రూట్ ఇడ్లీలు తిన్నారా? ఇవి అచ్చం గులాబీ పువ్వుల మాదిరిగానే ఉంటాయి. వీటిని చేసుకోవడం కూడా చాలా సులభమైన ప్రక్రియ. ఈ స్టోరీలో మేము బీట్‌రూట్ ఇడ్లీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది తెలుసుకుందాం.

కావలసిన పదార్థాలు: బియ్యం - రెండు కప్పులు మినప్పప్పు - ఒక కప్పు బీట్రూట్ - ఒకటి నెయ్యి - ఒక స్పూన్ ఉప్పు - రుచికి సరిపడా

తయారీ విధానం: ఈ బీట్‌రూట్ ఇడ్లీ తయారు చేయడానికి ముందుగా బియ్యం, మినప్పప్పును విడివిడిగా కడిగి ఆరు గంటల పాటు నానబెట్టుకోవాలి. అలాగే ఒక బీట్‌రూట్ తీసుకొని శుభ్రం చేసుకోవాలి. దానిని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకొని, మిక్సీలో వేసుకొని మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు నానబెట్టిన బియ్యం, మినప్పప్పును ఆ గంటల తరువాత మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. రెండింటిని కలిపి ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. బీట్రూట్ పేస్ట్‌ను కూడా ఇందులో కలిపి మిశ్రమాన్ని రాత్రిపూట పులియబెట్టాలి. ఆ



తరువాత ఇడ్లీ పాత్రలో ఈ బీట్‌రూట్ పేస్ట్ కలిపిన పిండిని పోసుకొని ఉడికించాలి. ఆ తరువాత ఇడ్లీలను తీసుకొని ఓ ప్లేట్‌లో పెట్టుకుంటే బీట్‌రూట్ ఇడ్లీలు సిద్ధమైనట్లే. వీటిని వేడి వేడిగా కొబ్బరి చట్నీతో లేదా సాంబార్‌తో తినొచ్చు.

తెలుగు వంటలు

### గుడ్డుతో అదిరిపోయే స్వీట్ జన్మలో

## మర్చిపోలేని టేస్ట్,ఎలా చేసుకోవాలో తెలుసా?



చాలా మందికి స్వీట్స్ అంటే చాలా ఇష్టం ఉంటుంది. కానీ కొందరు వాటిని తినలేరు. దానికి ఆరోగ్యపరమైన కారణాలు కావొచ్చు, మరికొందరికి వేరే ఇతర సమస్యలు ఉండొచ్చు. కానీ ప్రతి ఒక్కరికీ స్వీట్స్ తినాలనే కోరిక మాత్రం ఉంటుంది. అలాంటి వ్యక్తులు ఈ ఎగ్ స్వీట్ తినొచ్చు. ఇది చేసుకోవడం కూడా చాలా సులభం. ఈ స్టోరీలో ఎగ్ స్వీట్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది వివరించాము, తెలుసుకోండి.

కావలసిన పదార్థాలు: పాలు - 1 లీటరు గుడ్లు - 6 చక్కెర - 200 గ్రాములు (పొడి చేసుకోవాలి) నెయ్యి - తగినంత బాదం - 100 గ్రాములు కుంకుమపువ్వు - 1 వెనీలా ఎసెన్స్ - ఒక స్పూన్ యాలకుల పొడి - ఒక స్పూన్

తయారీ విధానం: ఈ ఎగ్ స్వీట్ తయారు చేయడానికి ముందుగా ఒక లీటర్ పాలను కోవా మాదిరిగా పాకం వచ్చే వరకు బాగా మరించాలి. పాలు బాగా చిక్కగా తయారైనప్పుడు స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. అలాగే నానబెట్టిన బాదం పప్పు, కప్పు పాలు కలిపి మెత్తగా చేసుకోవాలి. ఇప్పుడు మరొక గిన్నె తీసుకొని అందులో గుడ్లు పగలగొట్టి పోసుకోవాలి. దాంట్లోనే పొడి చక్కెర, కోవా, రుబ్బిన బాదం వేసి మిక్స్ చేసుకోవాలి. చివరగా వెన్నెల ఎసెన్స్, కుంకుమపువ్వు లేదా యాలకుల పొడి మిశ్రమాన్ని కూడా యాడ్ చేయాలి. ఇప్పుడు ఒక కడాయిలో నెయ్యి వేసి బాగా వేడి చేసుకోవాలి. ఆ తరువాత ముందుగా అందులో వేసుకొని చిక్కగా అయ్యే వరకు బాగా ఉడికించుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమాన్ని దానిలో వేసి చిక్కగా అయ్యే వరకు ఉడికించాలి. ఇప్పుడు కడాయిని పొయ్యి మీద వేసి, కొన్ని నిమిషాల పాటు వేడి చేయాలి. దానిలో ఒక రింగ్ ఉంచి, దానిపై ఈ ప్లేట్ ఉంచి, మూత పెట్టి 40 నుండి 45 నిమిషాలు బేక్ చేసుకోవాలి. తరువాత దించి చల్లారిన తరువాత వేరే ప్లేట్ కు మార్చి, ముక్కలుగా కోసి తినవచ్చు.

## మన పూర్వీకుల చికెన్ కూర ఇలానే చేసుకునేవారట అందుకే వారికి రోగాలు రావు

ఇప్పుడైతే చికెన్‌తో రకరకాల వంటకాలు చేసుకుంటున్నారు. కానీ గతంలో కేవలం చికెన్ కూర మాత్రమే చేసుకునే వారు. మన అమ్మమ్మలు, నానమ్మలకు తెలిసింది అదొక్కటే. అది కూడా చాలా రుచికరమైన పద్ధతిలో, ఆరోగ్యవంతంగా ఎలాంటి ఫ్యాన్సీ మెటీరియల్స్ వినియోగించకుండా ఆ కూరను ప్రిపేర్ చేసుకునే వారు. అయితే అదే పద్ధతిలో మళ్ళీ చికెన్ కూర చేసుకోవాలనుకుంటే ఈ స్టోరీని పూర్తిగా చదవండి. ఈ స్టోరీలో పాతకాలంలో చికెన్ కూడా ఎలా వండుకునేవారో వివరించాము చదవండి.

పూర్వీకుల మాదిరిగా చికెన్ కూర వండడానికి కావాల్సిన పదార్థాలు చికెన్ నూనె ధనియాల పొడి దంచి పెట్టుకున్న గరం మసాలా నూరిన కారం పసుపు దాల్చిన చెక్క ఆవాలు లవంగాలు

పూర్వీకుల మాదిరిగా చికెన్ కూడా వండుకునే విధానం మన పూర్వీకుల మాదిరిగా చికెన్ కర్రీ తయారు చేసుకోవడం చాలా సులభం. అందుకోసం ముందుగా చికెన్‌ను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆ చికెన్‌ను ఓ గిన్నెలో తీసుకొని అందులో నూరిన కారం, చిటికెడు పసుపు, ధనియాల పొడి గరం మసాలా వేసుకొని మ్యారినేట్ చేసుకోవాలి.

ఆ తరువాత ఆ చికెన్‌ను ఒక పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి.



ఇప్పుడు ఒక మట్టి పాత్ర తీసుకోవాలి. ఆ మట్టి పాత్రలో నూనె పోసుకోవాలి. నూనె వేగాక అందులో దాల్చిన చెక్క, లవంగాలు, ఆవాలు, వేసుకోవాలి. అవి కాస్త వేగాక.. అందులో ముందుగా మ్యారినేట్ చేసి పెట్టుకున్న చికెన్ వేసుకొని మొత్తం కలుపుకోవాలి.

చికెన్ నుంచి నీరు ఊరాక, అందులో చికెన్ వండడానికి సరిపడా నీళ్లు వేసుకొని మూత పెట్టుకోవాలి. చికెన్ బాగా ఉడికాక అందులో రుచికి సరిపడా ఉప్పు వేసుకొని మరో అయిదు నిమిషాల పాటు బాగా ఉడికించుకోవాలి. ఆ తరువాత దానిపై కొత్తిమీర చల్లుకుంటే పూర్వీకుల స్టైల్‌లో చికెన్ కూర సిద్ధమైనట్లే.

## ఆల్ టైం ఫేవరెట్ చికెన్ లాలీపాప్,రెస్టారెంట్ స్టైల్‌లో సింపుల్‌గా ఇలా చేసుకోండి



రెస్టారెంట్‌లకు వెళ్తే కచ్చితంగా ప్రతి ఒక్కరూ మొట్టమొదటిగా అడిగేది చికెన్ లాలీపాప్. ఇది తినడానికి చాలా రుచికరంగా ఉంటుంది. కానీ దీనిని చేసుకోవడం మాత్రం ఎవరికీ రాదు. అలాంటి వారికోసమే ఈ స్టోరీ. ఈ కథనంలో మేము రెస్టారెంట్ స్టైల్‌లో చికెన్ లాలీపాప్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో వివరించాము. ఈ స్టోరీని పూర్తిగా చదివి, మీ ఇంట్లోనే చికెన్ లాలీపాప్‌ను సులభంగా చేసుకోండి.

చికెన్ లాలీపాప్ తయారీకి కావాల్సిన పదార్థాలు చికెన్ ముక్కలు (డ్రమ్‌స్టిక్స్ లేదా వింగ్స్) వెల్లుల్లి రెబ్బలు ఇంజు పసుపు కారం పొడి గరం మసాలా కొత్తిమీర ఉప్పు మిరియాల పొడి.

సోయా సాస్ వినెగర్ కార్న్ ఫ్లోర్ బ్రెడ్ క్రంబ్స్ వేయించడానికి సరిపడా నూనె.నూనె బాగా వేడైన తరువాత మెరినేట్ చేసిన చికెన్ ముక్కలను ముందుగా బ్యాటర్‌లో ముంచి, ఆ తర్వాత బ్రెడ్ క్రంబ్స్‌లో రోల్ చేసి, వేడి నూనెలో వేసి గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చే వరకు వేయించండి. ఆ తరువాత వేడి వేడి లాలీపాప్‌లను టమాటో సాస్ లేదా చిలి సాస్‌తో సర్వ్ చేయండి. అంతే ఎంతో రుచికరమైన రెస్టారెంట్ స్టైల్ చికెన్ లాలీపాప్ సిద్ధమైనట్లే.

# సినిమా న్యూస్



# గీత గోవిందం కి ముందే ప్రేమ మొదలైందా...?



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రేమ వ్యవహారం ఇంకా సీక్రెట్‌గానే ఉన్నప్పటికీ అందరికీ తెలిసి ఓపెన్ సీక్రెట్‌గా మారి పోయింది. ఇటీవల రష్మిక మందన్న ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో అందరూ రౌడీ స్టార్ అంటూ అరుస్తున్న సమయంలో అందరికీ తెలిసిందే అన్నట్లుగా వ్యాఖ్యలు చేసింది. అంతే కాకుండా వీరిద్దరి మ్యారేజ్ ఎంగేజ్మెంట్ కూడా జరిగిందనే విషయం కూడా బయటకి వచ్చింది. ఇద్దరూ పలు సందర్భాల్లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు, కొన్ని సార్లు వారే కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చాలా సార్లు వారు ప్రేమ విషయంను చెప్పకనే చెబుతూ వచ్చారు. కొందరు మొదటి నుంచి అనుమానం వ్యక్తం చేస్తూ ఉంటే, కొందరు మాత్రం అదేం లేదు అన్నట్లుగా అనుకుంటూ వచ్చారు. తీరా ఇప్పుడు చూస్తే గతంలో జరిగిన విషయాలు అన్ని ఒకసారి గుర్తు చేసుకుంటే చాలా సార్లు ఈ విషయంకు సంబంధించి లీక్‌లు వచ్చాయి అనిపించింది. ఒక రిసార్ట్‌లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన ఒకే పూల్ లో ఉన్నారు. అయితే విడి విడిగా సింగిల్ ఫోటోలను వారు షేర్ చేశారు. ఆ ఫోటోలను మ్యాచ్ చేసిన సమయంలో చాలా సిమిలారిటీస్ ఉన్నాయి. దాంతో చాలా మంది విజయ్ దేవరకొండ, రష్మిక ప్రేమలో ఉన్నారు ఇదే సాక్ష్యం అన్నట్లుగా సోషల్ మీడియాలో హడావిడి చేశారు. అయితే వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం ముదిరింది డియర్ కామ్రేడ్ సమయంలో అని అంతా అనుకుంటారు. కానీ అసలు విషయం ఏంటంటే గీత గోవిందం సినిమా నుంచే ఇద్దరి మధ్య కనెక్షన్ క్రియేట్ అయింది . గీత గోవిందం షూటింగ్ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు అని గతంలో వచ్చిన బాలకృష్ణ అన్‌స్టాపబుల్ టాక్ షో క్లిప్స్‌ను చూస్తే అర్థం అవుతుంది. యానిమల్ ప్రమోషన్ సమయంలో బాలకృష్ణ టాక్ షో లో రష్మిక మందన్న, రణబీర్ కపూర్ పాల్గొన్నారు. అదే షో లో సందీప్ వంగ పాల్గొనారు, విజయ్ దేవరకొండకు ఫోన్ చేయడం జరిగింది. ఆ షో లో యానిమల్, అర్జున్ రెడ్డి పోస్టర్‌లను పెట్టినప్పుడు రెండు సినిమాలు తనకు చాలా ముఖ్యం అన్నట్లుగా చెప్పింది. యానిమల్ సినిమాలో నేను నటించాను కనుక ఇష్టం కాగా, అర్జున్ రెడ్డితో ఉన్న కనెక్షన్ కారణంగా ఆ సినిమా ఇష్టం అన్నట్లుగా చెప్పింది. రణబీర్ కపూర్ ఆ సమయంలో రష్మికను ఇరికించే విధంగా ఏంటి ఆ కనెక్షన్ అనడంతో హైదరాబాద్‌కి షిఫ్ట్ అయిన సమయంలో నేను మొదటగా చూసిన సినిమా అర్జున్ రెడ్డి, అందుకే ఆ సినిమా చాలా స్పెషల్ అన్నట్లుగా రష్మిక చెప్పింది. అప్పుడే రణబీర్ కపూర్ కల్పించుకుని... రష్మికను మా దర్శకుడు సందీప్ మొదటి సారి అర్జున్ రెడ్డి సినిమా సక్సెస్ వేడుక విజయ్ దేవరకొండ ఇంటి మీద జరిగినప్పుడు కలిశాడు అని చెప్పాడు. అంటే అర్జున్ రెడ్డి సక్సెస్ పార్టీకి రష్మికను విజయ్ ఆహ్వానించాడు. అప్పుడే గీత గోవిందం షూటింగ్ ప్రారంభం అయినట్లు తెలుస్తోంది.

# ఇద్దరు రిజెక్ట్ చేసింది.. పవన్ ఒప్పుకుంటాడా?




ఇండస్ట్రీలో కొన్ని స్క్రిప్టుల జర్నీ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఒక హీరో కోసం రాసిన కథ, ఎన్నో మలుపులు తిరిగి, ఫైనల్‌గా మరో హీరో దగ్గర లాక్ అవుతుంది. ఇప్పుడు డైరెక్టర్ వంశీ పైడిపల్లి చేతిలో అలాంటి స్క్రిప్ట్ ఒకటి ఉందని, అది ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. 'మహర్షి', 'వారసుడు' లాంటి పెద్ద సినిమాల తర్వాత, వంశీ చాలా గ్యాప్ తీసుకున్నారు. గత రెండు, మూడేళ్లుగా ఆయన ఒక పవర్ ఫుల్ 'సోషల్ డ్రామా' కథపై పనిచేస్తున్నారని టాక్. ఇది రెగ్యులర్ కమర్షియల్ సినిమా కాదని, సమాజాన్ని కదిలించే పాయింట్‌తో ఉంటుందని అంటున్నారు. నిజానికి వంశీ ఈ స్క్రిప్ట్‌ను ముందుగా టాలీవుడ్ హీరోల కోసం రాయలేదట. ఆయన ప్లానింగ్ మొత్తం బాలీవుడ్ మీదే ఉందని సమాచారం. ఇండస్ట్రీలో వినిపిస్తున్న క్రేజీ బజ్ ప్రకారం, వంశీ పైడిపల్లి మొదట ఈ కథను మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ ఆమిర్ ఖాన్‌కు వినిపించారట. ఆమిర్‌కు కథ బాగా నచ్చిందని, వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ప్రొడ్యూసర్ దిల్ రాజు అడ్వాన్స్ కూడా పే చేశారని, అనౌన్స్‌మెంట్ డేట్ కూడా లాక్ చేశారని టాక్ వచ్చింది. కానీ, చివరి నిమిషంలో ఏమైందో ఏమో, ఆమిర్ ఖాన్ ఆ ప్రాజెక్ట్ నుంచి సైలెంట్‌గా తప్పుకున్నారట. ఆమిర్ ఖాన్ హ్యాండ్ ఇవ్వడంతో, వంశీ ఆశలు వదులుకోలేదు. అదే స్క్రిప్ట్‌ను తీసుకుని, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ దగ్గరికి వెళ్లారట. ఆమిర్ కాదన్న కథను సల్మాన్ ఓకే చేస్తాడని ఆశించారు. కానీ, అక్కడ కూడా ఆ డీల్ మెటీరియలైజ్ అవ్వలేదని, సల్మాన్ ఖాన్ కూడా ఈ సోషల్ డ్రామాకు ఇంట్రెస్ట్ చూపించలేదని అంటున్నారు. ఇలా ఇద్దరు టాప్ ఖాన్స్ చేతులు మారిన ఆ స్క్రిప్ట్, ఇప్పుడు ఫైనల్‌గా తిరిగి టాలీవుడ్‌కు, అందులోనూ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ దగ్గరికి వచ్చిందని గట్టిగా ప్రచారం జరుగుతోంది. వంశీ పైడిపల్లికి ఆస్థాన నిర్మాత అయిన దిల్ రాజు, ఇప్పుడు ఇదే సోషల్ డ్రామా కథను పవన్ కళ్యాణ్‌తో తీయాలని ప్లాన్ చేస్తున్నారట. పవన్ కళ్యాణ్ ప్రస్తుత పొలిటికల్ ఇమేజ్‌కు, ఆయన ఐడియాలజీకి ఇలాంటి 'సోషల్ డ్రామా' పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని దిల్ రాజు భావిస్తున్నారట. ఒకవేళ ఈ కాంబినేషన్ సెట్ అయితే, ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్ అవుతుంది. కానీ, ఇద్దరు బాలీవుడ్ టాప్ స్టార్లు వద్దనుకున్న కథను పవన్ కళ్యాణ్ ఓకే చేస్తారా లేదా అనేది తెలియాలంటే ఇంకొంత కాలం ఆగాల్సిందే.

# గార్జియస్ లుక్ లో అమృత!



అమృత అయ్యర్.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ముఖ్యంగా ప్రముఖ యాంకర్ ప్రదీప్ మాచిరాజుతో కలిసి '30 రోజుల్లో ప్రేమించడం ఎలా?' అనే సినిమాతో ఓవర్ నైట్ లోనే లైమ్ లైట్ లోకి వచ్చేసింది. ఆ తర్వాత ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో యంగ్ హీరో తేజ సజ్జ నటించిన హనుమాన్ సినిమాలో హీరోయిన్గా నటించి మరోసారి ప్రేక్షకులను అబ్బురపరిచింది. ఈ సినిమాలో ఈమె నటనకు విమర్శకుల ప్రశంసలు కూడా లభించాయి. అంతేకాదు ఈ సినిమా తర్వాత ఆఫర్లు వరుసగా తలుపు తడతాయని అందరూ అనుకున్నారు. కానీ అనుకున్నంత స్థాయిలో అవకాశాలు అయితే రాలేదు. ఇక బచ్చల మిల్లి సినిమాలో అల్లరి నరేష్ సరసన హీరోయిన్గా నటించినా కానీ ఈ సినిమా కూడా ఈమెకు కలిసి రాలేదని చెప్పాలి. ఇకపోతే అటు సినిమాలకు ఇటు సోషల్ మీడియాకి కూడా కాస్త దూరంగా ఉన్న ఈమె తాజాగా తన స్నేహితులతో కలిసి సరదాగా గడిపిన క్షణాలను ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసుకుంది..ఆ ఫోటోలలో చాలా గార్జియస్ లుక్ లో కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది అమృత అయ్యర్. తాజాగా స్లీవ్ లెస్ ముదురు నీలం రంగు దుస్తులు ధరించిన ఈమె.. ఆ దుస్తులలో తన ఆత్మవిశ్వాసాన్ని రేకెత్తించింది. బోల్డ్ స్లిట్ తో కప్పబడిన స్కర్ట్ ఆమెకు క్లాసీ లుక్కును అందించింది. ఈ గ్లామర్ లుక్కులో చాలా రిలాక్స్ గా కనిపించి సరికొత్త వైబ్ క్రియేట్ చేసింది అమృత అయ్యర్. ప్రస్తుతం ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి చాలా రోజుల తర్వాత ఇలాంటి లుక్కులో చూసేసరికి అభిమానులు ఈ ఫోటోలను తెగ లైక్, షేర్ చేస్తున్నారు.

# బాలీవుడ్ క్రమశిక్షణారాహిత్యంపై పంచ్



ఒకరిని పొగడటం అంటే ఇంకొకరిని తిట్టడం కాదు! కానీ ఇక్కడ శ్రుతిహాసన్ దక్షిణాది చిత్రసీమ గురించి ప్రశంసలు కురిపించిన తీరు కచ్చితంగా హిందీ చిత్రసీమతో పోలికలు, లోపాలను బహిర్గతం చేసింది. దక్షిణాది పరిశ్రమలో ప్రతిదీ క్రమశిక్షణతో నడిపిస్తారు. ఇక్కడ సంస్కృతి సాంప్రదాయం గొప్పవి. కొబ్బరి కాయ కొట్టి, పూజలు పునస్కారాలతో సినిమాల ప్రారంభోత్సవాలు ఘనంగా చేస్తారు. సాంప్రదాయాలు ఆచారాలను నమ్ముతారు. ఇక్కడ వినయం గౌరవంలో తగ్గరు. సెట్లో నియమాలను అందరూ పాటిస్తారని హిందీ పరిశ్రమలో ఇలాంటివి చూడలేదు అని తెలిపారు. నిజానికి కొంత కాలంగా హిందీ చిత్రసీమలో క్రమశిక్షణా రాహిత్యం గురించి చాలా చర్చ సాగుతోంది. స్టార్లకు ఇష్టానుసారం ఆలస్యంగా సెట్స్ కి వచ్చే అలవాటు ఉంది. అభినవ్ కశ్యప్ లాంటి దర్శకుడు పదే పదే ఖాన్ ల త్రయం క్రమశిక్షణా రాహిత్యం గురించి విమర్శిస్తున్నారు. క్వీన్ కంగన రనౌత్ చాలా సందర్భాల్లో ఉత్తరాది అగ్ర హీరోల ఆధిపత్య ధోరణి, మనస్తత్వంపై చాలా చెణుకులే వేసారు. దక్షిణాది పరిశ్రమలో గౌరవం ఇచ్చి పుచ్చుకునే విధానం గురించి, వర్క్ కల్చర్ గురించి ప్రశంసలు కురిపించిన కంగన, ఉత్తరాది స్టార్ల క్రమశిక్షణా రాహిత్యాన్ని దెప్పి పొడిచింది. ఇటీవల అనురాగ్ కశ్యప్ సైతం ఉత్తరాది పరిశ్రమలో క్రమశిక్షణ- సరైన నడవడిక లేకపోవడం వల్ల సౌత్ కి వచ్చేశానని తెలిపారు. ప్రస్తుతం ఆయన ఇక్కడే నటిస్తూ, దర్శకుడిగాను కొనసాగుతున్నారు. ఇటీవల ఓ సినిమా మేకింగ్ విషయంలో తలమునకలుగా ఉన్నారు కశ్యప్. ప్రేమ.. పని... ఉద్యోగం గురించి నిజాయితీగా మాట్లాడితే సమాజం హర్షించదని కూడా శ్రుతి వ్యాఖ్యానించింది. నిజం మాట్లాడితే ఎదుటివారిని జనం వేలెత్తి చూపిస్తారని పేర్కొంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com